ఎస్సైగా పదోన్నతి పొందిన ఇద్దరికి ఎస్పీ అభినందన 3



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం । 17 । సెప్టెంబరు । 2025 పేజీలు 5



# నిండుకుండలా పోచారం

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి వరద కొనసాగుతుంది.ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్?లోకి 3854 క్యూసెక్కుల ఇన్?ఫ్లో వస్తోందని ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. అంతేమొత్తంలో నీరు ప్రాజెక్ట్?పై నుంచి పొంగి,నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి కలుస్తుందని,డ్యామ్? పూర్తిస్థాయి నీటిమట్టం 1.82 టీఎంసీలు కాగా.. నిండుకుండలా నిండి జలకళను సంతరించుచుందని దింతో ప్రాజెక్ట్  అలుగు పై నుంచి నీరు పారుతోంది.

# ఆర్మూర్‌లో భారీ వర్షం

ఆర్మూర్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి). ఆర్మూర్ ప్రాంతంలో మధ్యాహ్నం సమయంలో భారీ వర్షం కురిసింది . రోడ్లన్నీ జలమయం అయ్యాయి.

5





## ఇందిరమ్మ ఇండ్లకు ఎర్రమట్టి ఇసుక కోసం ఎదురుచూపులు !

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి). బీర్కూర్ మండలం సాంబపూర్ గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇండ్లు పునాదులు పూర్తిచేసుకుని బెస్మిట్ వరకు నిర్మించగా అందులో ఎర్రమట్టి నింపి పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఎర్ర మట్టి కోసం గత రెండు నెలలుగా బీర్కూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ఎర్రమట్టి , ఇసుక అనుమతి కోసం ఎన్నిసార్లు వచ్చిన తహ సిల్దార్ పట్టించుకోవడం లేదంటూ సంబాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళవారం ప్రజా జ్యోతి రిపోర్టర్ కు తెలిపారు డిడి కట్టడానికి తమ సిద్ధంగా ఉన్నప్పటికీ తహసిల్దార్ అనుమతి ఇవ్వడం లేదంటూ ఆయన వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు ట్రాక్టర్ల పై మొరం తరలించినట్లయితే తమకు ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతాయని టిప్పర్ల ద్వారా అయితే ఖర్చులు తగ్గుతాయి అలాగే వర్షం పడిన కూడా ఇబ్బంది ఉండదని గ్రామస్తులు అంటున్నారు అధికారులు మాత్రం ట్రాక్టర్లకు మాత్రమే అనుమతిస్తామని చెప్పడం గమనర్హం ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి ఇందిరమ్మ ఇండ్లు పనులు వేగవంతం అయ్యేందుకు తమకు సహకరించాలని సంబపూర్ కు చెందిన ఆరుగురు లబ్ధిదారులు కోరుతున్నారు ఇప్పటికే వర్షాల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని దీనికి తోడు అధికారులు కుంటి సాకులతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు

## తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 16. (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు. పనిహారం రంగాచారి విగ్రహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు. 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని, లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగింది. కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వెట్టిచాకిరి రద్దు చేయాలన్నారు. భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆమె గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని అన్నారు. పోరాటాన్ని హిందూ ముస్లిం. మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వము చేస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారిని అలాంటి వారసులు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ , సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి . సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న , సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి, దేవయ్య ,ఈశ్వర్ బాల్రాజ్. సాయ గౌడ్ ,హనుమాన్లు, సాయిలు, రాజిరెడ్డి ,లక్ష్మణ్, ప్రవీణ్ ,రాజశేఖర్ ,సంపత్, రాములు, వెంకట్ గౌడ్ , సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలాల్లోని ఇసుక మేటలను తొలగించాలి

## జిల్లా అదనపు కలెక్టర్




బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16. బీబీపేట మండల కేంద్రంలో గత 15 రోజుల క్రితం పడ్డ అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట భూములను ఇసుక దిబ్బలుగా మారిన పొలాలను అదనపు కలెక్టర్ చందర్ నాయక్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ ఇట్టి ఇసుక దిబ్బలను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ నిర్మాణాలను పరిశీలించి ప్రతి ఒక్కరు సకాలంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించు కోవాలి అని లబ్ధిదారులకు తెలియజేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీబీపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ అధికారులతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరియు ఎల్లవేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, బిబిపేట్ గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్, వ్యవసాయ అధికారి సంతోష్, కారోబార్ సిద్ధరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ గాడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



భిక్కనూరు, సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి). భిక్కనూరు మండలంలోని జంగంపల్లి మరియు పెద్ద మల్లారెడ్డి గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ..ఇంటి నిర్మాణ పనులు సజావుగా సాగుతున్నాయా? అని సకాలంలో నిధులు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం అందించిన ఐదు లక్షల రూపాయలు మరియు మహిళా సంఘాల ద్వారా వచ్చిన నిధులతో ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని, అనవసరపు ఆర్భాటాలకు పోయి అప్పులపాలు కావద్దని లబ్ధిదారులకు సూచించారు.

## ఆలయంలో చోరీ.. బైక్ కూడా

గాంధారి, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయం ఆవరణలో చోరీ సంచలనం సృష్టించింది. ఆలయ వరండాలో సుమారు 20 రోజుల క్రితం ప్రతిష్టించిన హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి, దానిలోని దాదాపు రూ.3 వేల నగదును ఎత్తుకెళ్లారు.ఈ ఘటనపై ఆలయ కమిటీ సభ్యుడు గుంటుకు అశోక్ ఫిర్యాదు మేరకు ఎస్. ఐ ఆంజనేయులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. దొంగల గుర్తింపుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు తెలిపారు.ఇక గాంధారి గ్రామంలో ఒక బైక్ దొంగతనం కూడా చోటుచేసుకున్నట్లు ఎస్.ఐ వెల్లడించారు. రెండు ఘటనలపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.



## విజ్ఞాన విహార యాత్రలకు యాత్ర దానం

### టూర్ ప్యాకేజీలు ఏర్పాటు

### బాన్సువాడ డిపో మేనేజర్ పోస్టర్ ఆవిష్కరణ



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16. మంగళవారం బాన్సువాడ ప్రయాణికులకు తెలియజేయడం టీజీఎస్ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ సార్ ఆదేశ%శ్%  ప్రకారం బాన్సువాడ డిపో మేనేజర్ ఆర్. సరితాదేవి తెలియపరచనది ఏమనగా, ఎవరైనా సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు ,వృద్ధులకు లేదా విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రకు యాత్రదానం టూర్ ప్యాకజీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందుకు గాను సామాజిక సేవా స్వచ్ఛంద సంస్థలు , ఎన్ ఆర్ ఐ లు , సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారు ఎవరైనా ముందుకు రావాలని వారు వారం రోజుల ముందు డిపో మేనేజర్ ఫోన్ . 9959226020 కు సంప్రదించి పేదల, వికలాంగుల,వృద్ధుల యాత్రలు చేయాలనే కోరిక తీర్చే అవకాశం పొందగలరని ఆశిస్తున్నాం. దీనికి సంబంధించిన పోస్టర్ సబ్ కలెక్టర్చేతుల మీదుగా విడుదల చేశారు. ఇందులో బసంత్, ఆఫీస్ సూపరిండెంట్, రాజారాం, సెక్రటరీ హెడ్ కానిస్టేబుల్, జగదీష్, ట్రాఫిక్ ఇంచార్జి బాన్సువాడ డిపో వారు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై కేసులా.. పత్రికా స్వచ్ఛను హరించడమే

### టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16. బాన్సువాడ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్ లకు చాలా ప్రాముఖ్యత ఉండేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్ లపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి జర్నలిస్ట్ లకు అన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని అయన హెచ్చరించారు.

# ఎస్సైగా పదోన్నతి పొందిన ఇద్దరికి ఎస్పీ అభినందన



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 16 (ప్రజా జ్యోతి). నిజామాబాదులో ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్ఐ లుగా ప్రమోషన్ పొందిన వారిని అభినందించిన పోలీస్ కమిషనర్. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం గా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏఎస్ఐ ల నుండి ఎస్సైలుగా ఇద్దరు ప్రమోషన్ పొంది మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ను మర్యాదపూర్వక కలవడంతో వారిని అభినందించారు. పదోన్నతి పొందిన వారు బి. బాలశౌరి రాజ్ ట్రాఫిక్ నుండి నిజామాబాద్ కమిషనరేట్ కు. దయాల్ సింగ్ నిజామాబాద్ రూరల్ నుండి నిర్మల్ జిల్లాకు. పదోన్నతి పై వెళుతున్నారు. గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న వీరు ప్రమోషన్ రావడంతో సిబ్బందితో ఆనందం వ్యక్తం చేశారు.

## కౌసల్య ఎన్ క్లేవ్ లో తొలగించిన రేకుల షెడ్డు.




భిక్కనూరు, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలోని ఎల్లమ్మ ఆలయ సమీపంలో నిర్మించిన కౌసల్య ఎన్ క్లేవ్ లో 10% గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమి నీ ఆక్రమించి వెంచర్ నిర్మాణాన్ని చేపట్టారన్న ఆరోపణలతో పలుసార్లు" ప్రజాజ్యోతి "పత్రికలో ప్రచురితమైన కథనాలతో ఉన్నతాధికారులు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ స్పందించి మంగళవారం రోజు రేకుల షెడ్డు నిర్మాణాన్ని , ఫెన్సింగ్ ను తొలగించారు.ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నందుకుగాను జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ "ప్రజాజ్యోతి" పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీతక్కను కలిసిన మాజీ జడ్పీటీసీ



రామారెడ్డి సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి). జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి జిల్లాలో నెలకొన్న యూరియా కొరతను తీర్చడానికి, జిల్లాకు యూరియాను త్వరగా కేటాయించాలని రాష్ట్ర మంత్రి సీతక్కను జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కలిసి విన్నవించారు. మంగళవారం మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు కావలసి నంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని, వరి పంట పొట్ట దశను దాటుతుందని, దిగుబడి తగ్గే ప్రమాదం ఉన్నందున త్వరగా పంపించే ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ను కోరారు. ఇందుకు గాను సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## కేరళ మాజీ విద్యాశాఖ మంత్రిని కలిసిన సిపిఎం కొత్త నరసింహులు



భిక్కనూరు, సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి). భిక్కనూరు మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మంగళవారం ఢిల్లీలో జరిగిన నేషనల్ కాన్వెన్షన్ సందర్భంగా సుజిత్ సింగ్ భవనంలో సిపిఎం జాతీయ కార్యదర్శి మాజీ విద్యాశాఖ మంత్రి ఏం బేబీ నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, నేడు మనం చూస్తున్న రాజకీయ నాయకులు ప్రజల సొమ్ముతో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని, కానీ అందుకు భిన్నంగా కేరళ మాజీ విద్యాశాఖ మంత్రి ఒక సామాన్య వ్యక్తిగా సాదాసీదాగా జనాలలో తిరుగుతూ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేయడం చాలా గర్వంగా ఉందని తెలిపారు.

## వైద్యశిబిరం



భిక్కనూరు, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి). భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప కేంద్రంలో వైద్యాధికారి యమీమా ఆదేశాలతో..ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వర్షాల కారణంగా ప్రబలుతున్న విష జ్వరాలను గురించి ప్రజలలో అవగాహనను కల్పిస్తూ..అవసరమున్న వారికి రాపిడ్ టెస్టులను చేస్తూ, మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## దివ్యాంగులైన పిల్లలకు వీల్ చైర్స్, బెడ్స్ పంపిణీ

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు పీపుల్స్ ఫర్ ఇండియా వారి సహకారంతో నేడు గర్గుల్ ప్రాంతంలోని దివ్యాంగులైన పిల్లలకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ ని పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి %ఇజువాచీూాూ% ఎస్సై రంజిత్ గారు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు మరియు సదాశివనగర్ %వీజూ% యోసెఫ్ గారు మాట్లాడుతూ నేడు స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో గర్గుల్ లో దివ్యాంగులైన పిల్లలకు నేడు వీల్ చైర్స్ మరియు బెడ్స్ పంపిణీ చేయడం వలన వారి కనీస సౌకర్యాలకు ఇవి ఎంతగానో తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఎస్సై రంజిత్ గారు మరియు %వీజూ% యోసెఫ్ గారు ఇలాంటి కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు ఎల్లప్పుడు నిర్వహిస్తారని దీని ద్వారా చాలామంది ప్రజలకు
మేలు కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ గారు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు , ఎంఈఓ యూసఫ్ గారు, రోటరీ ప్రెసిడెంట్ శంకర్ గారు సెక్రటరీ కృష్ణహరి గారు, రమేష్ రోటరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం

### ఇద్దరు యువకుల రిమాండ్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి చెందిన సిద్దిగారి యాదగిరి తన యొక్క భూమి సమస్య విషయంలో మద్యం సేవించి పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ తన చెయ్యిని కోసుకోవడంతో పాటు సిబ్బందిపై అశ్రద్ధగా ప్రవర్తించడంతో ,ధర్మారెడ్డి గ్రామానికి చెందిన జోడు గంగరాజు తన ఇంటి ముందు విద్యుత్ దీపం ఏర్పాటు చేయడం లేదని తరచూ మద్యం సేవించి గ్రామ శివారులో గల సెల్ టవర్ ఎక్కి పోలీసులను దూషిస్తూ విధులకు ఆటంకం కల్గించడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామని,మద్యంసేవించి పోలీసులతో గాని,ఇతర అధికారులతో గాని ప్రజాసేవకులతో గాని దుర్వినియోగంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సూచించారు.



## నాగమడుగులో ఓ వ్యక్తి గల్లంతు



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16. నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ సమీపంలో గల నాగ మడుగులో ఓ వ్యక్తి మంగళవారం గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ (35) గా గుర్తించారు. వారు తెలిపిన వివరాలు.. అచ్చంపేట్ నాగ మడుగు వద్ద వరద ప్రవహించడంతో బైకు అక్కడే వదిలేసి తక్కువగా వరద ప్రవాహాన్ని దాటుకొని అచ్చంపేట్ లోని వారి బంధువుల ఇంటికి వెళ్ళాడు. తిరిగి వెళుతున్న క్రమంలో 20 గేట్ల వద్ద గేట్లు ఎత్తడంతో నాగ మడుగు వద్ద వరద ఉధృతి పెరగడంతో నీట మునిగి గల్లంతయ్యాడు. పోలీస్ సిబ్బంది మరియు, ఎల్లారెడ్డి ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపడుతున్నారు.

## వృద్ధురాలి అదృశ్యం



మోర్తాడ్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి). మోర్తాడ్ గ్రామానికి చెందిన కామని పద్మావతి (66) అనే మహిళ కనపడటం లేదని మోర్తాడ్ ఎస్ ఐ రాము తెలిపారు. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పాకుండ బయటకు వెళ్ళి తిరిగి రాలేదని, గత కొంత కాలంగా మానసిక పరిస్థితి సరిగా లేక బాదపడుతున్నారని ఆమె భర్త కామని పురుషోత్తం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోద్ చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

## అదుపు తప్పిన కారు.. డివైడర్‌కు ఢీ..

### వ్యక్తి మృతి

మోర్తాడ్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి). మోర్తాడ్ లోని జాతీయ రహదారిపై తాహసిల్ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తాటికొండ పురుషోత్తం(59) అనే వ్యక్తి మృతి చెందాడని మోర్తాడ్ ఎస్సై రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం వ్యక్తిగత పనులకై నిర్మల్ వెళ్ళి తిరిగి వస్తుండగా తహశీల్దార్ కార్యాలయం దగ్గర అదుపుతప్పిన కారు రోడ్డు డివైడర్ను డికొందని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన పురుషోత్తం అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. కార్ డ్రైవర్ శేఖర్ కూడా తీవ్ర గాయాలయ్యాయని క్షతగాత్రుని ఆసుపత్రి తరలించామని తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించామని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందా?

## బిసి సంక్షేమ సంఘం



భిక్కనూరు, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి). భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎలా అమలు చేస్తున్నారో అని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కొన్ని పాఠశాలలను పర్యవేక్షించి భోజన పథకాల అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోగా, మెనూ ప్రకారం భోజనం అందుతుందా? అని ప్రశ్నించగా అదేవిధంగా వారానికి రెండుసార్లు గుడ్లు పెడుతున్నారా? అని అడగగా వారు మెనూ ప్రకారం మాకు ఆహారం అందడం లేదని, వారానికి ఒక్కరోజు మాత్రమే గుడ్లు పెడుతున్నారని, అదేవిధంగా అన్నం ఉడికి ఉడకనట్టుగా ఉంటుందని, రోజు ఒకే రకం పప్పు చారు చేస్తున్నారని అది నీళ్ల మాదిరిగా ఉంటుందని విద్యార్థులు చెప్పారు. దీంతో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు మాట్లాడుతూ.. పాఠశాలలో వండిన భోజనాన్ని మొదటగా ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా తిన్న తర్వాత విద్యార్థులకు పెట్టాల్సి ఉంటుంది. అలాకాకుండా కేవలం విద్యార్థులకు మాత్రమే పెడుతూ ఉపాధ్యాయులు తినకపోవడంతో బీసీ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం కొనసాగితే మండల విద్యాధికారి కార్యాలయం ముందు మరియు జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి , మహిళా అధ్యక్షురాలు వినీత, లావణ్య, శ్యామల, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సురేందర్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో గల బాధిత కుటుంబాలను మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన రాజిపేట యాదగిరి తండ్రి పోచయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బోయిని యాదగిరి కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్ కి గురై చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వెంకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి తల్లి,జలాల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ తల్లి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం మాటూర్,మాసాన్ పల్లి గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ నర్సింలు,డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్,నాయకులు మంగలి యాదగిరి,దుర్గారెడ్డి,సంతోష్ గౌడ్,వెంకటరెడ్డి,హన్మంత్ రెడ్డి,కాంత్ రెడ్డి,మోతే శ్రీనివాస్,ఫరీద్, లక్ష్మీకాంతం,నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## తండాలకు రోడ్డు



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 16 (ప్రజా జ్యోతి). ఎమ్మెల్యే ఆదేశంతో పాకాల రోడ్డు నుండి బాలరాజ్ తాండా వర్షిన్ తండాలకు మొరం రోడ్డు పోయడం జరిగింది. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశంతో, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సహాయ సహకారాలతో, మంగళవారం పాకాల రోడ్డు నుండి బాలరాజ్ తాండా, సుభాన్ తాండ, వర్షిన్ తాండవరకు రోడ్డుకు మొరం పోసి బాగు చేశారు. రోడ్డు పోసి బాగు చేయించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు రూప్ సింగ్, వర్షన్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు మోజిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల కోసం వినతి

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మంగళవారం నర్సింగ్ పల్లి, ఇందల్వాయి గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సిరికొండ మండలం నర్సింగ్ పల్లి పలు అభివృద్ధి పనులు కోసం గ్రామ అభివృద్ధి గ్రామ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చారు. ఇందల్వాయి గ్రామంలోని రోడ్లు డ్రైనేజీలు చెరువు కట్ట పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పందిస్తూ నర్సింగ్ పల్లి ఇందల్వాయి గ్రామాలకు అన్ని విధాలా అండగా ఉంటామని, అభివృద్ధి పనులన్నీ తొందర్లోనే చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్, నిజామాబాద్ జిల్లా యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్ సొసైటీ చైర్మన్, గ్రామ అభివృద్ధికమిటీ సభ్యులు , నర్సింగ్ పల్లి అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఎడ్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 16 (ప్రజా జ్యోతి). తెలంగాణ విద్యాలయ పరిధిలో సెప్టెంబర్/ అక్టోబర్ -2025 నెలలో నిర్వహించే ఎం.ఎడ్ రెండవ -సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్ష ఫీజు 20-09-2025 వరకు,100/- అపరాధ రుసుముతో 22.09.2025 చెల్లించాలని కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.



## ఈ భూమి రిజిస్ట్రేషన్ చేయవద్దు అంటూ వినతి

నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్, 16 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలంలోని చిన్నవాల్గొట్ గ్రామానికి చెందిన సర్వే నంబర్ 524/ఆ/2లో గల 4.10 గుంటల భూమి గత 50 సంవత్సరాలుగా ప్రజా వినియోగానికి ఉపయోగపడుతోందనీ,ఈ భూమిని గ్రామస్తులు పల్లె ప్రకృతి వనం నర్సరీగా, అలాగే వడ్లకల్లం (పంటల ఎరువులు, పశువుల మేత కోసం) వినియోగిస్తూ వస్తున్నారనీ గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం, ఇది గ్రామ ఆవాసానికి అత్యంత అవసరమైన స్థలం కావడంతో, ఎవరి వ్యక్తిగత పేరుపై సాదా బైనామా రిజిస్ట్రేషన్ జరగకూడదని గ్రామ కమిటీ, గ్రామ ప్రజలు పెద్దలు కలిసి సోమవారం సిరికొండ తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడుతున్న ఈ భూమి రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు పేర్కొంటూ, "దశాబ్దాలుగా మన పల్లె అవసరాలకు ఉపయోగిస్తున్న ఈ భూమి కొందరి వ్యక్తుల పేరుపై రిజిస్ట్రేషన్ అవ్వకూడదు. ఇది గ్రామానికి సంబంధించిన ఆస్తి. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వం రక్షణ కల్పించాలి" అని అన్నారు. ఈ వినతిపత్రం సమర్పణలో గ్రామ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దుర్గామాత ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి): దుర్గామాత ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించాలని ఎలాంటి ఎస్సై భార్గవ్ గౌడ్ దుర్గామాత నిర్వాహకులకు సూచించారు. మంగళవారం నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న దుర్గామాత నిర్వాహకులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు చేశారు. మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టం ఏర్పాటుకు అనుమతి లేదని నిబంధనల మేరకు ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,దీంతో భద్రత కూడా ఉంటుందని సూచించారు. ఈ ఉత్సవాలను మత సామరస్యంగా, శాంతి యుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాలని కోరారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మద్నూర్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి. డోంగ్లి మండలంలో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మన దేశంలో జి. ఎస్. టి. తగినందున మధ్య తరగతి, కుటుంబాలకు అదనపు భారం తగినందుకు అందరూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మరియు వ్యాపారస్తులకు మంచి లాభదాయకం ఉందని ,, ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం లో ఉంటే మన దేశం ఆర్థిక వ్యవస్థ గా ఎదుగుతుందని . ఈ సమయంలో కూడా ప్రజల శ్రేయసు కోరే ప్రధాని మనకు ఉండటం ఆనంద కారణమని ప్రజలు కోరుకుంటున్నారు ఈ సమయంలో మండల అధ్యక్షులు ధనంజయ పాటిల్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ విశ్వకర్మ, ప్రధాన కార్యదర్శి సచిన్ కొందావర్,ఉపాధ్యక్షులు మల్లికార్జు పటేల్ , మరియు పదదీకారులు , రేవన్ గంగాధర్ పా%శీ%చాల, శంకర్, మోహనప్పు, శరన్నప్పు, రామగౌడ్ అశోక్ పటేల్ కుర్లా గంగాధర్ కమ్మరి, దత్తు, బీమ్ రావు, నాగేష్, మరియు బూత్ అధ్యక్షులు హాజరు అయ్యారు.



# రూరల్ ఎమ్మెల్యే ని కలిసిన విడిసి సభ్యులు

## పెద్దగచ్చు కాల్వ మరమ్మతుల కోసం వినతి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ):సెప్టెంబర్, 16. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద గచ్చు కాల్వ వరదలా ప్రవాహం తో పూర్తిగా ద్వాంసం కావడం తో వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామ విడిసి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరమత్తు పనులను వెంటనే చేపట్టినట్లయితే ఇందల్వాయి పెద్ద చెరువు ఆయకట్ట కింద ఉన్న పంట పొలాలకు సాగునీరు అందుతుందని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ పరిశీలించి నిధులు ఎంత అవసరం ఉంటుందో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విడిసి అధ్యక్షులు కాజాపురం మహేందర్ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసి నిధులు వెంటనే మంజూరు చేయాలనీ కోరారు.

# ఆర్మూర్ లో భారీ వర్షం ట్రాఫిక్ జామ్

ఆర్మూర్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి). ఆర్మూర్ ప్రాంతంలో మధ్యాహ్నం సమయంలో భారీ కుంభవృష్టి వర్షం కురిసింది దానికి రోడ్లన్నీ జలమయంతో నిండిపోయి ట్రాఫిక్కు అంతరాయం కలిగింది రోడ్లపై నీరు పారడంతో రోడ్లన్నీ చెరువులను తలపించాయి ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కో నీ పరిస్థితి వచ్చింది వాహనాలు ఎక్కడికక్కడే విరుచుకోవడంతో ట్రాఫిక్ ఒకసారి గా పెరిగిపోయింది విషయం తెలుసుకున్న ఆర్మూర్ సీఐ సత్యనారాయణ ఆయన బృందంతో వచ్చి ట్రాఫిక్ ను సరి చేశారు. వర్షంలో విధులు నిర్వహి తన కర్తవ్యాన్ని చాటుకున్న సిఐ కి పలువురు. ప్రశంసలు కురిపించారు.






# నూతన సెక్రటరీకి సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 16. ఇందల్వాయి మండలం లోని నల్ల వెల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి అశోక్ కు గ్రామ సబ్యులు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్త అస్తవ్యస్తంగా ఉందని దీంతో మురుగు నీరు చేరి దోమలు, ఈగలు ఎక్కువ అయ్యాయని గ్రామ ప్రజలు కోరారు ఊరిలో ఏ వాడల్లో సమస్య ఉన్న తీర్చాలని గ్రామ సభ్యులు కోరారు గ్రామంలో ఎలాంటి సమస్య లేకుండా చేయాలని, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, డ్రైనేజీ లేక మురుగు నీరు అక్కడక్కడ నిలిచిపోతున్నాయని. గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. దీంతో కార్యదర్శి అశోక్ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు నీరడి గంగాధర్, అసధి మురళి, మందుల లింగం, మందుల సాయి కుమార్, మందుల పోషాలు, మందుల నవీన్ తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు



# మీ సేవ కేంద్రాల తనిఖీ

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలంలో ని మీ సేవ కేంద్రాలను మంగళవారం రోజున తహసీల్దార్ ఆదేశాల మేరకు తనిఖీ లు నిర్వహించిన్నట్లు అర్ ఐ శరత్ తెలిపారు. ఈ సందర్భంగా సిటిజన్ చార్టర్ ప్రకారం సేవలు అందించాలని, ప్రతి ఒక దానికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని కేంద్రల నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఆధార్ కరెక్షన్లు, ఇతర సవరణల కోసం ప్రభుత్వ నిర్దేశించిన రుసుము మాత్రమే వసూలు చేయాలని మీ సేవ కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

